క్లుప్తంగా

తిరుమలవాసులకు మేలు చేసింది భూమనే...

తిరుపతి కల్చరల్: ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న తిరుమలవాసుల సమస్యలపై స్పందించి వాటిని పరిష్కరించి, మేలు చేసిన చరిత్ర టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డికే దక్కిందని వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం నేతలు స్పష్టం చేశారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఆరే అజయ్‌కుమార్, పసుపులేటి సురేష్ మాట్లాడుతూ కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఓట్ల కోసం చేస్తున్న రాజకీయ విమర్శలపై ధ్వజమెత్తారు. ఎక్కడి నుంచో వచ్చి తిరుపతిలో పోటీ చేస్తూ భూమన కుటుంబంపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. తిరుపతిని సుందరంగా తీర్చిదిద్దడంతోపాటు ఎన్నోఏళ్లుగా తీరని సమస్యగా నిలిచిన శెట్టిపల్లి భూముల సమస్యను పరిష్కరించిన భూమన అభినయ్‌రెడ్డి అభినందనీయులన్నారు. ఓటమి భయంతో నిస్సిగ్గుగా తప్పుడు ప్రచారాలు చేస్తూ తద్వారా రాజకీయ లబ్ధి పొందాలని కూటమి నేతలు ప్రయత్నించడం దారుణమన్నారు. ఇప్పటికైనా కూటమి నేతలు వాస్తవాలు గ్రహించి మాట్లాడితే బాగుంటుందని, లేని పక్షంలో ప్రజాగ్రహంతో భస్మం కాక తప్పదని హెచ్చరించారు. కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నందిని స్వీట్స్ అండ్ బేకరీ ప్రారంభం



నూతన బ్రాంచ్‌ని ప్రారంభిస్తున్న నిర్వాహకులు

తిరుపతి కల్చరల్: ఎయిర్ బైపాస్ రోడ్డులోని రోబో డిన్నర్ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన నందిని స్వీట్స్ అండ్ బేకరీ 6వ బ్రాంచ్‌ని నిర్వాహకులు రోశిరెడ్డి, గవీన్‌రెడ్డి, నందినిరెడ్డి, తేజస్వి చేతుల మీదుగా శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. నిర్వాహకులు రోశిరెడ్డి, గవీన్‌రెడ్డి మాట్లాడుతూ స్వీట్స్ అండ్ బేకరీ రంగంలో 30 సంవత్సరాల అనుభవంతో తాము అందిస్తున్న రుచికరమైన, నాణ్యమైన స్వీట్లు బేకరీ వస్తువులను ప్రజలు ఆదరించడం అభినందనీయమన్నారు. నూతన బ్రాంచ్ ప్రారంభం సందర్భంగా అర కేజీ స్వీట్ బాక్స్‌పై అర కేజీ స్వీట్, ఒక కుకీస్ బాక్స్ కొనుగోలుపై మరో కుకీస్ బాక్స్ ఉచిత ఆఫర్ కల్పిస్తున్నట్లు తెలిపారు. వినయ్‌కుమార్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు అమ్మ ముచ్చట్లు పుస్తకావిష్కరణ

తిరుపతి కల్చరల్: సీనియర్ జర్నలిస్టు రచయిత రాఘవశర్మ రచించిన అమ్మ ముచ్చట్లు పుస్తకం ఆవిష్కరణ సభ ఆదివారం ఉదయం 9.30 గంటలకు యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో జరుగనుంది. ఆకాశవాణి విశ్రాంత సంచాలకుడు ఆకుల మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ రంగస్థల, సినీ నటుడు కాకరాల హాజరై పుస్తకాన్ని ఆవిష్కరణ చేయగా ప్రముఖ రచయిత మధురాంతకం నరేంద్ర పుస్తక పరిచయం చేస్తారని వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున తెలిపారు.



ప్రచారంలో ఎమ్మెల్యే కరుణాకరరెడ్డికి హారతులు పడుతున్న మహిళలు



ఎన్నికల్లో గెలుపు మీదే అంటూ కరుణాకరరెడ్డికి వీరతిలకం దిద్దుతున్న మహిళలు



ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కరుణాకరరెడ్డికి జేజేలు పలుకుతున్న చిన్నారులు

భారీ జనవాహిని నడుమ ఎన్నికల ప్రచారం



అడుగడుగునా ఆత్మీయ స్వాగతం

తిరుపతి 46వ డివిజన్‌లో వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అభినయ్‌రెడ్డిని గెలిపించాలంటూ ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ఎన్నికల ప్రచారానికి అపూర్వ మద్దతు లభించింది. మహిళలు హారతులు పడుతూ ఆత్మీయ స్వాగతం పలికారు. - తిరుపతి మంగళం



ఎన్నికల ప్రచారంలో మహిళలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి



'ఈ సారి గెలుపు మీదే సామీ' అంటూ దండం పెడుతున్న వృద్ధుడు



వైఎస్ఆర్ సీపీ ప్రచారంలో భారీ ర్యాలీ

సీఎం పదవి కోసం కాళ్లు పట్టుకున్న నల్లారి

- మంత్రి పెద్దిరెడ్డిపై విమర్శలు చేయడం సిగ్గుచేటు
- వైఎస్ఆర్‌సీపీ ఎస్సీ, బీసీ, మైనారిటీ నేతలు ధ్వజం



సమావేశంలో మాట్లాడుతున్న మల్లారపు మధు

తిరుపతి కల్చరల్: జీవితమంతా రాజకీయ లబ్ధి కోసం ఎంతటికైనా బరితెగించి మోకరిల్లే నైజం మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిదేనని వైఎస్ఆర్ సీపీ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నేతలు ధ్వజమెత్తారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో వైఎస్ఆర్ సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లారపు మధు, రాష్ట్ర మహిళా నాయకురాలు డాక్టర్ మస్తానమ్మ మంత్రి పెద్దిరెడ్డిపై కిరణ్‌కుమార్‌రెడ్డి చేసిన సిగ్గుమాలిన విమర్శలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సీఎం పదవి కోసం పైరవీలతో చీకట్లో చిదంబరం కాళ్లు పట్టుకున్న చరిత్ర నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిదని తెలిపారు. నిరంతరం ప్రజా సంక్షేమం కోసం శ్రమించే మంత్రి పెద్దిరెడ్డిని విమర్శించే అర్హత నల్లారికి లేదన్నారు. మచ్చలేని నాయకుడు మంత్రి పెద్దిరెడ్డిపై నిన్న పీలేరు బహిరంగ సభలో బూటకపు విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. అశేష ప్రజాదరణ కలిగిన మంత్రి పెద్దిరెడ్డిపై చౌకబారు విమర్శలు చేయడం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లూరి నాగరాజ గౌడ్, వైఎస్ఆర్ సీపీ నేతలు నాగేంద్ర, రాజశేఖర్, నాగయ్య పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా





రాజీనామా పత్రాలు చూపుతున్న మూడో డివిజన్‌కు చెందిన వలంటీర్లు

తిరుపతి తుడా: తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మూడో డివిజన్లో మొత్తం 43 మంది వార్డు వలంటీర్లు రాజీనామా చేశారు. ఇప్పటికే 30 మంది వలంటీర్లు రాజీనామా చేయగా శుక్రవారం మరో 13 మంది డివిజన్ నుంచి రాజీనామా చేశారు. వార్డు వలంటీర్లను అసాంఘిక శక్తులుగా, ప్రజాసేవకు ఆటంకం కలిగిస్తున్నారని టీడీపీ, జనసేన నాయకులు విమర్శలకు దిగడంపై మనస్తాపానికి గురై మూకుమ్మడి రాజీనామాలకు దిగినట్టు వలంటీర్లు పేర్కొన్నారు. తాము అందించిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి తిరుపతిలో వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డిని గెలిపించుకుంటామని ప్రకటించారు.

రెండో రోజు ఒక్క నామినేషన్

తిరుపతి రూరల్: చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రెండో రోజు శుక్రవారం ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలైంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థి శ్రీనివాస్ నామినేషన్ వేశారు. తిరుపతి ఆర్డీఓ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి నిశాంత్ రెడ్డికి నామినేషన్ పత్రాలను అందించారు. రెండు రోజులకు చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి కేవలం రెండు నామినేషన్లు మాత్రమే దాఖలయ్యాయి.

ఉద్యోగ విరమణ సన్మానం



విజయలక్ష్మమ్మ దంపతులను సన్మానిస్తున్న టీచర్ల బృందం

తిరుపతి కల్చరల్: స్థానిక నెహ్రూ మున్సిపల్ హైస్కూల్లో జీవశాస్త్రం ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న విజయలక్ష్మమ్మ ఉద్యోగ విరమణ పురస్కరించుకుని శుక్రవారం ఘనంగా సన్మానించారు. వేసవి సెలవులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ముందస్తుగా హెడ్మాస్టర్ పి.మునిశేఖర్ అధ్యక్షతన ఆమెను సన్మానించారు.

కుంభాభిషేకం పూజలు ప్రారంభం

ఏర్పేడు: మండలంలోని సదాశివపురం శ్రీవిజయగణపతి ఆలయంలో శుక్రవారం కుంభాభిషేకంలో భాగంగా ప్రత్యేక పూజలు జరిగాయి. గ్రామస్తులు విరాళాలతో నూతన ఆలయాన్ని నిర్మించారు. ఆలయంలో మూడు రోజుల పాటు కుంభాభిషేక పూజలు నిర్వహించనున్నారు. పూజల్లో భాగంగా మొదటి రోజు ఆలయంలో గణపతి, నవగ్రహ, లక్ష్మి, మూర్తి, దిశ హోమం జరిగింది. అనంతరం నవగ్రహ పూజ నిర్వహించారు. గ్రామస్తులు, వివిధ గ్రామాలకు చెందిన భక్తులు హోమంలో పాల్గొన్నారు.

తండ్రికి తగ్గ తనయుడిగా అన్నయ్య

- మంగళం రణధీర్‌పురం పంచాయతీలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ప్రచారం



మంగళం రణధీర్‌పురం పంచాయతీలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి గజమాలతో స్వాగతం

తిరుపతి మంగళం: చంద్రగిరి నియోజకవర్గంలో తండ్రికి తగ్గ తనయుడిగా అన్నయ్య చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సుపరిపాలన అందిస్తాడని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అన్నారు. మంగళంలోని రణధీర్‌పురం గ్రామ పంచాయతీలో శుక్రవారం సర్పంచ్ లీలావతి, పార్టీ ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పంచాయతీలోని గడప గడపలో హర్షిత్‌రెడ్డికి గజమాలలతో అపూర్వ స్వాగతం పలికారు. ప్రతి గడపకు వెళ్లి అన్నయ్య మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. అభివృద్ధే అభిమతంగా, సంక్షేమమే పరమావధిగా అన్నయ్య పనిచేస్తారని తెలిపారు. గంట సేపు అన్నయ్య కోసం సమయం కేటాయించి ఓటు వేసి గెలిపిస్తే ఐదేళ్లు మీ సేవకుడిగా పని చేస్తాడని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా చంద్రగిరి నియోజకవర్గంలో తన తండ్రి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధిని ప్రతి ఒక్కరు ప్రత్యక్షంగా చూశారు కదా అన్నారు. అన్నయ్యను గెలిపించి ఆశీర్వదిస్తే అంతకి మించి అభివృద్ధి చేసి చూపుతారన్నారు. చంద్రగిరి ప్రజలను ఓటర్లుగా చూడలేదని, తమ కుటుంబ సభ్యులుగా భావించి సేవ చేస్తున్నామన్నారు. మోహిత్‌రెడ్డిని మీ ఇంటి బిడ్డగా బావించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సప్తగిరినగర్ పంచాయతీ పార్టీ ఇన్‌చార్జ్ అశోక్‌రెడ్డి, ఉపసర్పంచ్‌లు మల్లెమొగ్గల ఉమాపతి, బైరెడ్డి రమేష్, అధ్యక్షులు రజాక్, మహ్మద్ కాసీమ్‌బాషా, హరికృష్ణ, వార్డు సభ్యులు సతీష్, మురగేష్, దేవరాజులు, సోమశేఖర్, భాస్కర్, భాస్కర్‌రెడ్డి, గురుమూర్తి, సురేష్, అశోక్ పాల్గొన్నారు.

గజవాహనంపై అగస్త్యేశ్వరుడు

నారాయణవనం: మండలంలోని సముదాయంలో టీటీడీ అనుబంధ మరగదవల్లీ సమేత అగస్త్యేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి గజవాహనంపై ఉత్సవర్లు విహరిస్తూ భక్తుల నుంచి హారతులు అందుకున్నారు. ఉదయం 10.30 గంటలకు ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించి ధూప, దీప, నైవేద్యాలను సమర్పించారు. సాయంత్రం నిత్య పూజాది కైంకర్యాలను అందుకున్న ఉత్సవమూర్తులు సుందరంగా లను సుందరంగా అలంకరించి గజవాహనాన్ని అధిరోహింపజేశారు. తదుపరి పుర వీధుల్లో విహరిస్తూ హారతులను అందుకున్నారు. ఏఈఓ పార్థసారథి, సూపరింటెండెంట్ ధర్మయ్య, ఆలయ అధికారి నాగరాజు, ఆర్జితం అధికారి భరత్, అర్చకులు రమేష్ గురుకళ్, గౌతం గురుకళ్ పర్యవేక్షించా రు. బ్రహ్మోత్సవాలలో ఏడవ రోజు శనివారం సాయంత్రం రథంపై అగస్త్యేశ్వరస్వామి వీధుల్లో విహరించనున్నారు. ఆలయానికి రథం లేనందున సర్వభూపాల వాహన సేవ నిర్వహించనున్నట్లు నాగరాజు తెలిపారు.



గజ వాహనంపై అగస్త్యేశ్వరస్వామి విహారం

బాధ్యతలు స్వీకరించిన న్యాయమూర్తి

తిరుపతి లీగల్: తిరుపతి నాలుగో అదనపు జిల్లా జడ్జిగా జి.అర్చన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఈ కోర్టుకు ఇన్‌చార్జ్ న్యాయమూర్తిగా ఉన్న స్థానిక ఐదో అదనపు జిల్లా జడ్జి అన్వర్ బాషా నుంచి జడ్జి అర్చన బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు మూడో అదనపు జిల్లా జడ్జిగా ఉన్న జి.అర్చనను హైకోర్టు ఇటీవలే తిరుపతికి బదిలీ చేసింది.

సంక్షేమం.. అభివృద్ధిని చూసి ఓటు వేయండి


- రాబోయేది మళ్లీ జగనన్న ప్రభుత్వమే..
- జగనన్న ముఖ్యమంత్రి అయితేనే పేదరికం పోతుంది
- చంద్రగిరి ఎన్నికల ప్రచారంలో చెవిరెడ్డి లక్ష్మి



చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలంటూ ప్రచారం చేస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

చంద్రగిరి: 'జగనన్న ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమం.. ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేయండి.. రాబోయేది మళ్లీ జగనన్న ప్రభుత్వమే అందరికీ మంచి జరుగుతుంది.. జగనన్న ముఖ్యమంత్రి అయితేనే పేదరికం పోతుంది' అంటూ చెవిరెడ్డి లక్ష్మి పేర్కొన్నారు. చంద్రగిరి పట్టణంలోని ఆకుతోట వీధి, కావమ్మగుడి వీధి, పాతపేట ప్రాంతాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వం చేసిన మంచిని వివరిస్తూ చెవిరెడ్డి కుటుంబం అందించిన సాయాన్ని గుర్తు చేశారు. అలాగే మోహిత్‌రెడ్డికి చిన్న వయస్సులో ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తూ జగనన్న ఆశీర్వదించి జనం ముందుకు పంపించారని, మనమందరం ఆ బిడ్డను ఆదరించి అసెంబ్లీకి పంపాలని విజ్ఞప్తి చేశారు. చెవిరెడ్డి బిడ్డగానే కాదు.. మీ అందరూ మెచ్చిన నాయకుడిగా ఎదగడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రతి ఇంటి వద్ద చెవిరెడ్డి లక్ష్మికి హారతి పట్టి సాదరంగా స్వాగతం పలికిన మహిళలు మోహిత్‌రెడ్డిని తమ బిడ్డగా ఆదరిస్తామని తెలిపారు. కష్టంలో ఆదుకునే మనస్సు కలిగిన చెవిరెడ్డి బిడ్డకు భగవంతుడు మంచి చేస్తాడని, వచ్చే ఎన్నికల్లో విజయం వరించాలని పలువురు వృద్ధులు తమ ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





దాహం తీరేదెలా...

తిరుపతి జిల్లా వ్యాప్తంగా వడగాడ్పుల కారణంగా వాతావరణం ఎండలు మండుతున్నాయి. రానున్న రోజుల్లో వేడి మరింత పెరగనుంది. దీంతో పక్షులు దాహార్తి తీర్చుకునేందుకు నానా అవస్థలు పడుతున్నాయి. ఇందుకు అనుగుణంగా ప్రజలు తమ ఇంటి మిద్దెలపైన పక్షుల కోసం కుండలలో, గిన్నెలలోనైనా నీటిని ఉంచి సాయపడాలని వాతావరణ అధికారులు సూచిస్తున్నారు. నగిరి పట్టణంలో ఓ హోటల్ వద్ద చుక్క నీటి కోసం అవస్థలు పడుతున్న కాకి వేదన దృశ్యాలు ఇలా ఉన్నాయి.

- సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి



జోరుగా ఎన్నికల ప్రచారం

తిరుపతి సంజయ్‌గాంధీకాలనీ, కోటకొమ్మలవీధి, ఎంఆర్ పల్లి ప్రాంతాల్లో కార్పొరేటర్లు ఆదం సుధాకర్‌రెడ్డి, తిరుత్తణి శైలజ, ఆరణి సంధ్య, పార్టీ నాయకులు ప్రసాద్ మహమ్మద్ ఖాసిం, సుబ్బు, తిరుత్తణి వేణు, దొరైరాజ్, ఆనంద్, ధనుంజయరెడ్డి, పునీత వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.





క్లుప్తంగా

రెండో రోజు ఒక్క నామినేషన్

తిరుపతి రూరల్: చంద్రగిరి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో రెండో రోజు శుక్రవారం ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలైంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థి శ్రీనివాస్ నామినేషన్ వేశారు. తిరుపతి ఆర్డీఓ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి నిశాంత్ రెడ్డికి నామినేషన్ పత్రాలను అందించారు. రెండు రోజులకు చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి కేవలం రెండు నామినేషన్లు మాత్రమే దాఖలయ్యాయి.

తిరుమలవాసులకు మేలు చేసింది భూమనే...

తిరుపతి కల్చరల్: ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న తిరుమలవాసుల సమస్యలపై స్పందించి వాటిని పరిష్కరించి, మేలు చేసిన చరిత్ర టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డికే దక్కిందని వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం నేతలు స్పష్టం చేశారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఆరే అజయ్‌కుమార్, పసుపులేటి సురేష్ మాట్లాడుతూ కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఓట్ల కోసం చేస్తున్న రాజకీయ విమర్శలపై ధ్వజమెత్తారు. ఎక్కడి నుంచో వచ్చి తిరుపతిలో పోటీ చేస్తూ భూమన కుటుంబంపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. తిరుపతిని సుందరంగా తీర్చి దిద్దడంతోపాటు ఎన్నోఏళ్లుగా తీరని సమస్యగా నిలిచిన శెట్టిపల్లి భూముల సమస్యను పరిష్కరించిన భూమన అభినయ్‌రెడ్డి అభినందనీయులన్నారు. ఓటమి భయంతో నిస్సిగ్గుగా తప్పుడు ప్రచారాలు చేస్తూ తద్వారా రాజకీయ లబ్ధి పొందాలని కూటమి నేతలు ప్రయత్నించడం దారుణమన్నారు. ఇప్పటికైనా కూటమి నేతలు వాస్తవాలు గ్రహించి మాట్లాడితే బాగుంటుందని, లేని పక్షంలో ప్రజాగ్రహంతో భస్మం కాక తప్పదని హెచ్చరించారు. కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నందిని స్వీట్స్ అండ్ బేకరీ ప్రారంభం


నూతన బ్రాంచ్‌ని ప్రారంభిస్తున్న నిర్వాహకులు

తిరుపతి కల్చరల్: ఎయిర్ బైపాస్ రోడ్డులోని రోబో డిన్నర్ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన నందిని స్వీట్స్ అండ్ బేకరీ 6వ బ్రాంచ్‌ని నిర్వాహకులు రోశిరెడ్డి, గవీన్‌రెడ్డి, నందినిరెడ్డి, తేజస్వి చేతుల మీదుగా శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. నిర్వాహకులు రోశిరెడ్డి, గవీన్‌రెడ్డి మాట్లాడుతూ స్వీట్స్ అండ్ బేకరీ రంగంలో 30 సంవత్సరాల అనుభవంతో తాము అందిస్తున్న రుచికరమైన, నాణ్యమైన స్వీట్లు బేకరీ వస్తువులను ప్రజలు ఆదరించడం అభినందనీయమన్నారు. నూతన బ్రాంచ్ ప్రారంభం సందర్భంగా అర కేజీ స్వీట్ బాక్స్‌పై అర కేజీ స్వీట్, ఒక కుకీస్ బాక్స్ కొనుగోలుపై మరో కుకీస్ బాక్స్ ఉచిత ఆఫర్ కల్పిస్తున్నట్లు తెలిపారు. వినయ్‌కుమార్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం రేపు

పుత్తూరు: మండల పరిధిలోని గట్టు గ్రామంలో ఆదివారం ఉదయం 9 గంటలకు మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు స్థానిక వాకర్స్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.శ్రీనివాసులురెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని రకాల జబ్బులకు వైద్య పరీక్షలతోపాటు, ఉచిత వైద్య సేవలందిస్తున్నట్లు చెప్పారు. తిరుపతి నుంచి పలువురు స్పెషలిస్టులచే వైద్య సేవలతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. గట్టు గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

చలివేంద్రం ఏర్పాటు


చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎల్ఐసీ యూనియన్ నాయకులు

పుత్తూరు: స్థానిక ఎల్ఐసీ ఉద్యోగులు శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బ్రాంచి యూనియన్ అధ్యక్షుడు దస్తగిరి ప్రారంభించారు. కార్యదర్శి లక్ష్మణకుమార్ మాట్లాడుతూ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా మినరల్ వాటర్‌తో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ భాను, అధికారులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

ద్రౌపదీదేవికి ప్రత్యేక పూజలు

వెదురుకుప్పం: మండలంలోని చవటగుంట ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామునే అమ్మవారిని సుప్ర భాత సేవతో మేల్కొలిపి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. తదుపరి ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి భక్తి ప్రపత్తులతో పాలాభిషేకం చేశారు. వెండి తొడుగులతో కూడిన ఆభరణాలు, పట్టు పీతాంబరాలతో అమ్మవారిని ముస్తాబు చేశారు. పూజలనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

సంక్షేమం.. అభివృద్ధిని చూసి ఓటు వేయండి


చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలంటూ ప్రచారం చేస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

- రాబోయేది మళ్లీ జగనన్న ప్రభుత్వమే..
- జగనన్న ముఖ్యమంత్రి అయితేనే పేదరికం పోతుంది
- చంద్రగిరి ఎన్నికల ప్రచారంలో చెవిరెడ్డి లక్ష్మి

చంద్రగిరి: 'జగనన్న ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమం.. ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేయండి.. రాబోయేది మళ్లీ జగనన్న ప్రభుత్వమే అందరికీ మంచి జరుగుతుంది.. జగనన్న ముఖ్యమంత్రి అయితేనే పేదరికం పోతుంది' అంటూ చెవిరెడ్డి లక్ష్మి పేర్కొన్నారు. చంద్రగిరి పట్టణంలోని ఆకుతోట వీధి, కావమ్మగుడి వీధి, పాతపేట ప్రాంతాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వం చేసిన మంచిని వివరిస్తూ చెవిరెడ్డి కుటుంబం అందించిన సాయాన్ని గుర్తు చేశారు. అలాగే మోహిత్‌రెడ్డికి చిన్న వయస్సులో ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తూ జగనన్న ఆశీర్వదించి జనం ముందుకు పంపించారని, మనమందరం ఆ బిడ్డను ఆదరించి అసెంబ్లీకి పంపాలని విజ్ఞప్తి చేశారు. చెవిరెడ్డి బిడ్డగానే కాదు.. మీ అందరూ మెచ్చిన నాయకుడిగా ఎదగడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రతి ఇంటి వద్ద చెవిరెడ్డి లక్ష్మికి హారతి పట్టి సాదరంగా స్వాగతం పలికిన మహిళలు మోహిత్‌రెడ్డిని తమ బిడ్డగా ఆదరిస్తామని తెలిపారు. కష్టంలో ఆదుకునే మనస్సు కలిగిన చెవిరెడ్డి బిడ్డకు భగవంతుడు మంచి చేస్తాడని, వచ్చే ఎన్నికల్లో విజయం వరించాలని పలువురు వృద్ధులు తమ ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తండ్రికి తగ్గ తనయుడిగా అన్నయ్య


మంగళం రణధీర్‌పురం పంచాయతీలో కరపత్రాలను అందజేస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

– మంగళం రణధీర్‌పురం పంచాయతీలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ప్రచారం

తిరుపతి మంగళం: చంద్రగిరి నియోజకవర్గంలో తండ్రికి తగ్గ తనయుడిగా అన్నయ్య చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సుపరిపాలన అందిస్తాడని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అన్నారు. మంగళంలోని రణధీర్‌పురం గ్రామ పంచాయతీలో శుక్రవారం సర్పంచ్ లీలావతి, పార్టీ ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పంచాయతీలోని గడప గడపలో హర్షిత్‌రెడ్డికి గజమాలలతో అపూర్వ స్వాగతం పలికారు. ప్రతి గడపకు వెళ్లి అన్నయ్య మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. అభివృద్ధే అభిమతంగా, సంక్షేమమే పరమావధిగా అన్నయ్య పనిచేస్తారని తెలిపారు. గంట సేపు అన్నయ్య కోసం సమయం కేటాయించి ఓటు వేసి గెలిపిస్తే ఐదేళ్లు మీ సేవకుడిగా పని చేస్తాడని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా చంద్రగిరి నియోజకవర్గంలో తన తండ్రి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధిని ప్రతి ఒక్కరు ప్రత్యక్షంగా చూశారు కదా అన్నారు. అన్నయ్యను గెలిపించి ఆశీర్వదిస్తే అంతకి మించి అభివృద్ధి చేసి చూపుతారన్నారు. చంద్రగిరి ప్రజలను ఓటర్లుగా చూడలేదని, తమ కుటుంబ సభ్యులుగా భావించి సేవ చేస్తున్నామన్నారు. మోహిత్‌రెడ్డిని మీ ఇంటి బిడ్డగా బావించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సప్తగిరినగర్ పంచాయతీ పార్టీ ఇన్‌చార్జ్ అశోక్‌రెడ్డి, ఉపసర్పంచ్‌లు మల్లెమొగ్గల ఉమాపతి, బైరెడ్డి రమేష్, అధ్యక్షులు రజాక్, మహ్మద్‌కాసీమ్ బాషా, హరికృష్ణ, వార్డు సభ్యులు సతీష్, మురగేష్, దేవరాజులు, సోమశేఖర్, భాస్కర్, భాస్కర్ రెడ్డి, గురుమూర్తి, సురేష్, అశోక్ పాల్గొన్నారు.


మంగళం రణధీర్‌పురం పంచాయతీలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి గజమాలతో స్వాగతం

సీఎం పదవి కోసం కాళ్లు పట్టుకున్న నల్లారి


సమావేశంలో మాట్లాడుతున్న మల్లారపు మధు

- మంత్రి పెద్దిరెడ్డిపై విమర్శలు చేయడం సిగ్గుచేటు

తిరుపతి కల్చరల్: జీవితమంతా రాజకీయ లబ్ధి కోసం ఎంతటికైనా బరితెగించి మోకరిల్లే నైజం మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిదేనని వైఎస్ఆర్ సీపీ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నేతలు ధ్వజమెత్తారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో వైఎస్ఆర్ సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లారపు మధు, రాష్ట్ర మహిళా నాయకురాలు డాక్టర్ మస్తానమ్మ మంత్రి పెద్దిరెడ్డిపై కిరణ్‌కుమార్‌రెడ్డి చేసిన సిగ్గుమాలిన విమర్శలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సీఎం పదవి కోసం పైరవీలతో చీకట్లో చిదంబరం కాళ్లు పట్టుకున్న చరిత్ర నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిదని తెలిపా రు. నిరంతరం ప్రజా సంక్షేమం కోసం శ్రమించే మంత్రి పెద్దిరెడ్డిని విమర్శించే అర్హత నల్లారికి లేదన్నారు. మచ్చలేని నాయకుడు మంత్రి పెద్దిరెడ్డిపై నిన్న పీలేరు బహిరంగ సభలో బూటకపు విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. అశేష ప్రజాదరణ కలిగిన మంత్రి పెద్దిరెడ్డిపై చౌకబారు విమర్శలు చేయడం నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు నిదర్శమన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లూరి నాగరాజ గౌడ్, వైఎస్ఆర్ సీపీ నేతలు నాగేంద్ర, రాజశేఖర్, నాగయ్య పాల్గొన్నారు.

రేపు అమ్మ ముచ్చట్లు పుస్తకావిష్కరణ

తిరుపతి కల్చరల్: సీనియర్ జర్నలిస్టు రచయిత రాఘవశర్మ రచించిన అమ్మ ముచ్చట్లు పుస్తకం ఆవిష్కరణ సభ ఆదివారం ఉదయం 9.30 గంటలకు యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో జరుగనుంది. ఆకాశవాణి విశ్రాంత సంచాలకుడు ఆకుల మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ రంగస్థల, సినీ నటుడు కాకరాల హాజరై పుస్తకాన్ని ఆవిష్కరణ చేయగా ప్రముఖ రచయిత మధురాంతకం నరేంద్ర పుస్తక పరిచయం చేస్తారని వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన న్యాయమూర్తి

తిరుపతి లీగల్: తిరుపతి నాలుగో అదనపు జిల్లా జడ్జిగా జి.అర్చన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఈ కోర్టుకు ఇన్‌చార్జ్ న్యాయమూర్తిగా ఉన్న స్థానిక ఐదో అదనపు జిల్లా జడ్జి అన్వర్ బాషా నుంచి జడ్జి అర్చన బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు మూడో అదనపు జిల్లా జడ్జిగా ఉన్న జి.అర్చనను హైకోర్టు ఇటీవలే తిరుపతికి బదిలీ చేసింది.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి


పనులను పరిశీలిస్తున్న పీడీ రాజశేఖర్

కార్వేటినగరం: ఉపాధి హామీ పనులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డ్వామా పీడీ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం పద్మసరస్సు, ఆర్కేవీబీపేట గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ పని కల్పించే విధంగా సంబంధిత అధికారులు చొరవ చూపాలన్నారు. మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని కూలీలు ఉదయం 5.30 గంటల నుంచి 10 గంటల వరకు పనులు చేసేలా చూడాలని ఏపీఓ జ్యోత్స్నను ఆదేశించారు. కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, అలాగే తాగునీరు కూడా అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. అనంతరం ఆయన ఉపాధి కూలీలతో ముచ్చటిస్తూ శ్రమకు తగిన కూలీ అందుతోందా ? లేదా ? అని అడిగి తెలుసుకున్నారు. అలాగే వందమంది వరకు ఉపాధి పనులు చేయడం చూసి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఉపాధిహామీ పనులు చేపట్టే చోట ఓఆర్ఎస్, ప్రథమ చికిత్సకు కావాల్సిన కిట్లు అందుబాటులో ఉంచారని కూలీలు పీడీకి విన్నవించారు. కార్యక్రమంలో ఉపాధిహామీ సిబ్బంది, కూలీలు పలువురు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రాలు చూపుతున్న మూడో డివిజన్‌కు చెందిన వలంటీర్లు

తిరుపతి తుడా: తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మూడో డివిజన్లో మొత్తం 43 మంది వార్డు వలంటీర్లు రాజీనామా చేశారు. ఇప్పటికే 30 మంది వలంటీర్లు రాజీనామా చేయగా శుక్రవారం మరో 13 మంది డివిజన్ నుంచి రాజీనామా చేశారు. వార్డు వలంటీర్లను అసాంఘిక శక్తులుగా, ప్రజాసేవకు ఆటంకం కలిగిస్తున్నారని టీడీపీ, జనసేన నాయకులు విమర్శలకు దిగడంపై మనస్తాపానికి గురై మూకుమ్మడి రాజీనామాలకు దిగినట్టు వలంటీర్లు పేర్కొన్నారు. తాము అందించిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి తిరుపతిలో వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డిని గెలిపించుకుంటామని ప్రకటించారు.




● దాహం తీరేదెలా...

తిరుపతి జిల్లా వ్యాప్తంగా వడగాడ్పుల కారణంగా వాతావరణం ఎండలు మండుతున్నాయి. రానున్న రోజుల్లో వేడి మరింత పెరగనుంది. దీంతో పక్షులు దాహార్తి తీర్చుకునేందుకు నానా అవస్థలు పడుతున్నాయి. ఇందుకు అనుగుణంగా ప్రజలు తమ ఇంటి మిద్దెలపైన పక్షుల కోసం కుండలలో, గిన్నెలలోనైనా నీటిని ఉంచి సాయపడాలని వాతావరణ అధికారులు సూచిస్తున్నారు. నగిరి పట్టణంలో ఓ హోటల్ వద్ద చుక్క నీటి కోసం అవస్థలు పడుతున్న కాకి వేదన దృశ్యాలు ఇలా ఉన్నాయి.

– సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

వ్యవ'సాయం' చేసే పాలకులు కావాలి

'వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.. కర్షకుడికి తోడుగా నిలవాలి.. పంట విత్తు దగ్గర నుంచి ధాన్యం విక్రయం వరకు అండగా నిలబడాలికావాలి.. ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి.. అన్నదాతలను అక్కున చేర్చుకోవాలి.. అలాంటి పాలకుడే కావాలి' అంటున్నారు రైతన్నలు. వచ్చే ఎన్నికల్లో ఎలాంటి నాయకుడిని ఎన్నుకుంటారని కదిలిస్తే వారి మాటల్లోనే..

–సాక్షి, నెట్‌వర్క్



రైతులను ప్రోత్సహించే నాయకులే కావాలి



వ్యవసాయం ఎందుకు దండగ అనే నాయకులను నమ్ముకుని వారికి ఓటేసి గెలిపిస్తే చివరకు మనకు మిగిలేది మన్నే. అలాంటి వారికి కాకుండా రైతులను ప్రోత్సహించే ప్రభుత్వాలే రావాలి. ఎన్నికల సమయంలో ఎడాపెడా హామీలు గుప్పించి, ఆపై కంటికి కనిపించకుండా తిరిగే నాయకుడు మాకొద్దు. తుపాను వచ్చినా, ఏనుగుల దాటికి పంటలు నష్టపోయినా వెంటనే మాకు ధైర్యం చెప్పి, ప్రభుత్వం నుంచి పరిహారంతోపాటు ఆపన్న హస్తం అందించే ఎమ్మెల్యే ఉంటే ఆ నియోజకవర్గం కూడా సస్యశ్యామలంగా ఉంటుంది. రైతుకు ఏ కష్టం వచ్చినా నేనున్నాంటూ అండగా నిలిచే ఎమ్మెల్యేను గెలిపించుకోవాలి.

– కేబీ సుగుణ, గంగుడుపల్లి, చంద్రగిరి మండలం

రైతును పట్టించుకున్నవారికే మా మద్దతు



రైతుకు పంట కాలంలో పెట్టుబడి నిధి ఇచ్చే ప్రభుత్వానికి మా మద్దతు ఇస్తాం. రైతును పట్టించుకుని, అన్నీ రకాలుగా సాయం చేసే ప్రభుత్వమే రావాలి. ఆరుగాలం కష్టపడే రైతు వద్దకే వచ్చి సలహాలు సూచనలు ఇస్తున్న వ్యవస్థను తెచ్చే నాయకుడికే ఓటు వేసి, అండగా నిలుస్తాం.

– గిరి, దళితరైతు, దేవరకొండ

రైతులకు దన్నుగా ఉండే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి



రైతాంగానికి వెన్నుదన్నుగా ఉండే ప్రభుతాన్ని ఎన్నుకుంటేనే రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటాయి. ఏ సమయంలోనైనా రైతులకు అండగా నిలిచిన ప్రభుత్వానికే రైతాంగం అండగా ఉంటుంది. సబ్సిడీ నుంచి పంటలకు విత్తనాలు, మందుల వరకు గ్రామాల్లోనే తీసుకునేలా చర్యలు తీసుకునే ప్రభుత్వం కావాలి. పంటలకు బీమా, సేద్యానికి భరోసా కల్పించడంతోపాటు ఏ సీజన్‌లో ఏ పంట వేస్తే అధిక దిగుబడి వస్తుందో సూచించే ప్రభుత్వం కావాలి. అప్పుడే కదా మనమందరం నాలుగు మెతుకులు తినేందుకు వీలుగా ఉంటుంది. నా ఓటు మాత్రం రైతులకు సబ్సిడీ అందించి, భరోసా కల్పిస్తూ, వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించే ప్రభుత్వానికే వేస్తాను. ప్రజలు కూడా మేలు చేసే ప్రభుత్వానికి అండగా నిలవాలి.

– కొత్తపాటి పర్వతరెడ్డి, కొటాల గ్రామం, చంద్రగిరి మండలం

ప్రకృతి సైతం పరవశించింది



మంచి చేయాలన్న మనసు ఉంటే ప్రకృతి సైతం పరవశిస్తుందన డానికి గడిచిన ఐదేళ్లు చాలు. రైతు తలెత్తుకుని బతికేలా వ్యవసాయం చేసుకునేందుకు అవసరమైన సదుపాయాలను అందించిన వారిని మా గుండెల్లో పెట్టుకుంటాం. గతంలో వ్యవసాయమే దండగ, కరెంట్ తీగలపై బట్టలు ఆరేసుకోండి అన్న నాయకులను చూశాం. రైతు మహారాజులా బతకాలి అని కోరుకున్న నాయకులకే మామద్దతు ఉంటుంది. రైతు కష్టాలు తెలిసిన వాడే నిజమైన పాలకుడు. అలాంటి పాలకుడినే ఎన్నుకుంటాం.

– ఎస్. జయలక్ష్మమ్మ, మంగళం గ్రామం

వ్యవసాయానికి వెన్నుదన్ను



వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇచ్చే ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలుస్తాం. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రైతులకు వంద శాతం హామీలను అమలు చేసే ప్రభుత్వాన్నే మేం ఎన్నుకుంటాం. రైతులకు ప్రత్యేక వ్యవస్థ ద్వారా ఆదుకునే ప్రభుత్వానికి రైతు కుటుంబం మొత్తం మద్దతుగా నిలుస్తాం.

– హరినాథరెడ్డి, రైతు, చినిగేపల్లె

రైతులను ఆదుకునేవారై ఉండాలి



ఆరుగాలం కష్టపడే రైతన్నకు ఏదైనా విపత్తు సంభవించి పంట ఎండినా, మునిగినా రైతులను ఆదుకునే వారై ఉండాలి. మంచి విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు రైతులు దూరప్రాంతాలకు వెళ్లి తెచ్చుకునే పరిస్థితి లేకుండా ఇంటివద్దనే అందించే నాయకుడే కావాలి. పంట పెట్టుబడికి రైతులు ఇతరులపై ఆధారపడి చేయి చాపకుండా మాకు నేనున్నా అంటూ ఆపన్న హస్తం అందించే నేస్తమై ఉండాలి. నీటి వనరులు కల్పించి ఏడాదికి రెండు పంటలు సాగయ్యేలా చర్యలు తీసుకునే వారికే ఓటేస్తా.

– వనిత, నడవలూరు, రామచంద్రాపురం

రైతును రాజును చేసే నాయకుడు కావాలి



ఎన్నో ఏళ్లుగా శాస్త్రీయ పరిజ్ఞానం లేక పంటసాగులో దివాలా తీస్తున్న రైతన్నను రాజు చేసే నాయకుడు కావాలి. పంటలకు చీడపీడతో సతమతమయ్యే రైతులకు ప్రతి పంటా శాస్త్రీయ పద్ధతుల్లో పండించడానికి కావాల్సిన సూచనలు ఇప్పించే నాయకుడై ఉండాలి. ఉద్యానవన పంటల సాగులో మెళకువలు నేర్పించి కొత్త పంటలను రైతులకు పరిచయం చేయించాలి. ప్రతి సీజన్లో మంచి నాణ్యమైన విత్తనాలు అందించి సాగు అయ్యేలా చేసి దళారీ వ్యవస్థ లేకుండా పంట కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్న నాయకుడికే నా ఓటు వేస్తా.

– సుబ్రమణ్యంరెడ్డి, పీవీ పురం, రామచంద్రాపురం

రైతుకు ప్రాధాన్యమిచ్చే నాయకుడికే నా ఓటు



దేశానికి అన్నం పెట్టే రైతన్నకు ప్రాధాన్యమిచ్చే నాయకుడికే నేను ఓటు వేస్తాను. రాష్ట్రంలో ప్రధానంగా రైతన్నను ఆదుకునే నాయకుడు ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. రైతన్న కష్టాన్ని గుర్తించి, రైతుకు భరోసా కల్పించి అండగా నిలబడే నాయకుడు రాష్ట్రానికి అవసరం. ఓట్లు దండుకోవడం కోసం ఎన్నికల సమయంలో దొంగ వాగ్దానాలు చేసేవారికి ఓట్లు వేయ్యబోము. అరచేతిలో స్వర్గం చూపించి వ్యవసాయం దండగ అనే నాయకుడు రాష్ట్రానికి అవసరం లేదు. దేశానికి రైతే రాజు అని నమ్మే నాయకుడికి ఓటు వేస్తాను.

– సి.సుబ్రమణ్యంరెడ్డి, కె.వడ్డేపల్లి, పాకాల

మనసున్న నాయకుడికే మా మద్దతు



రైతు జీవితంపై అవగాహన కలిగి, మంచి మనస్సు ఉన్న నాయకుడికి ఓటు వేస్తాను. ఎలాంటి సందర్భంలోనైనా రైతుకు సహాయ సహకారాలు అందించి, రైతు ప్రాణాలు కాపాడేందుకు కొత్తకొత్త పథకాలు ప్రవేశ పెట్టేవారికి అండగా నిలబడి ఓటు వేస్తాను. కొంత మంది నాయకులను చూస్తే ప్రకృతి కూడా సహకరించదు. ప్రకృతికి పాపాత్ములను పసిగట్టే శక్తి ఉంటుంది. మంచి బుద్ధి లేని నాయకుడు పరిపాలనకు వస్తే కరువు తాండవం చేస్తుంది. ప్రజలకు సరైన తిండి గింజలు కూడా లేకుండా విలవిల్లాడాల్సి వస్తుంది. అలాంటి నాయకులకు ఓటు వేయడం కాదు కదా... రాష్ట్రం నుంచే తరిమి కొట్టాలి.

– రొంపిచెర్ల అర్జునయ్య, మద్దినాయనపల్లి